అమెరికాలో అద్దె కొంప

- డా.గవరసాన సత్యనారాయణ

అమెరికాలో కొత్త ఉద్యోగం. భారత్ నుండి తెచ్చిన రెండు పెట్టెల సామానుతో సంసారం ప్రారంభం. డబ్బులేక శ్రీమతికి టిక్కెట్టు కొనలేకపోవడంవలన ఏకాంత జీవితం. ఒక్కడికి అయినా ఇల్లు కావాలికదా. అద్దె కొంప కోసం వేట ప్రారంభం.

అమెరికాలో వున్న బోస్టన్ నగరం గురించి అందరికీ తెలుసు. బోస్టన్ శివార్లలో బెడ్‌ఫర్డ్ పట్టణం ఉంది. ఆ ఊళ్ళో ఉన్న ఆస్పత్రిలోనే నాకు ఉద్యోగం లభించింది మా ఊరు బెడ్‌ఫర్డ్ ఎందుకు ప్రసిద్ధి పొందిందో తెలుసా? అని సహ ఉద్యోగులు అడిగితే నోరు వెళ్ళబెట్టాను.

అమెరికాలో కొన్ని రాష్ట్రాలు కలసి సంయుక్త రాష్ట్రాలుగా ప్రకటించిన సందర్భంలో నూతన దేశానికి అవసరమైన పతాకం తయారుచేసిన ఘనత బెడ్‌ఫర్డ్ పట్టణానికి దక్కింది. అదేకాదు, రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన పట్టణం. ఆ చరిత్ర అక్కడ ఉన్న సిమెటరీని సందర్శిస్తే తెలుస్తుందిట.

అమెరికాలో ఎక్కడికి వెళ్లినా, ఏ పట్టణం చూసినా ఆ పట్టణ ప్రజలు మా ఊరు గొప్పది, మా ఊరిలో ప్రథమంగా ఈ పని చేసాము లేక మా ఊరిలో మొట్టమొదటిసారిగా ఇది కట్టాం అని చెప్పుకుంటారు. ఇలా చెప్పుకోవడం నిజానికి, హైప్‌కి మధ్య వుంటుంది. ఊరు గొప్పదే. కానీ నేను ఉండటానికి ఇల్లు కావాలి. శ్రీమతిని భారత్ నుండి తీసుకుని రావాలి. ఇల్లు వెదకడం ప్రారంభించాను. భారత్‌లో సొంత ఇంట్లో ఉన్నవాడికి అపార్టుమెంటులో ఉండాలంటే కష్టమే. అందువల్ల న్యూస్ పేపర్లలో పడిన యాడ్స్‌ను చూసి అద్దెకు ఇళ్లు దొరుకుతాయా అని అన్వేషణ మొదలుపెట్టాను. హోటల్‌లో ఉండడంవలన రోజురోజుకి చెల్లించవలసిన బిల్లు పెరిగిపోతోంది. తొందర్లో ఓ ఇంటిని అద్దెకు తీసుకోవాలి.

యాడ్స్‌లో ఇచ్చిన అద్దె ఇళ్ళ అడ్రసులను కాగితంపై రాసాను. వాటి అద్దె ఎంతో, నిబంధనలేమిటో చదివి తక్కువ అద్దెకు లభించే ఇంటి కోసం వేట ప్రారంభించాను. కాలి నడకన పోయి అద్దె ఇళ్ళకోసం వెదకడం అమెరికాలో సాధ్యంకాదు. కారులో మెల్లగా డ్రైవ్ చేస్తూ అడ్రస్‌లున్న కాగితాన్ని స్టీరింగ్ వీల్‌కి టేప్‌తో అతికించి అడ్రస్ వున్న ఇంటికోసం బయలుదేరాను. పసుపుపచ్చటి గీత రోడ్డును రెండు ముక్కలుగా చీలుస్తూ నా కారుతో పాటు ప్రయాణం చేస్తున్నది. అమెరికాలో రోడ్డుకు కుడివైపున ఉన్న భాగంలోనే కారుని నడపాలి. పాత అలవాటు ప్రకారం రోడ్డుకు ఎడమవైపుడ్రైవ్ చేస్తే యాక్సిడెంట్ తథ్యం. అందుకనే వళ్ళు దగ్గర పెట్టుకుని మెల్లగా కారును పసుపుపచ్చని గీతకు కుడివైపున ఉన్న రోడ్డుపై నడుపుతున్నాను. కుడివైపున అందమైన చెట్లు, అందమైన పార్కు కనిపించింది. పార్కులో అక్కడక్కడ అమెరికన్ ఫ్లేగ్స్, నేలకు గుచ్చి ఉన్నాయి. శబ్ద కాలుష్యం లేని వాతావరణం. రద్దీలేని రోడ్డు. డ్యూటీనుండి వచ్చినవాడికి హాయిగా నిద్రపోవడానికి వీలయ్యే ప్రశాంతత ఉన్న చోటు ఇది. సిమెటరీని ఆనుకుని ఉంది అద్దెకు ఇస్తామన్న ఇల్లు. ఇంటి ముందు కారు ఆపి ఇంటిని పరిశీలించడానికి వెళ్లాను. ఇల్లు కట్టి పది సంవత్సరాలు అయి వుంటుంది. ఖాళీగా ఉంది. చుట్టూ పూలమొక్కలు, లాన్ సుందరంగా ఉన్నాయి. ఇరుగుపొరుగూ వృక్షాలే. వంద గజాల దూరంలో మరో ఇల్లు. అద్దె తక్కువ. ఇల్లు కొత్తగా ఉంది. ఆకర్షణీయంగా ఉన్న ఇల్లు నా మనస్సును ఆకట్టుకుంది. ఇదే నేను ఉండదల్చుకున్న ఇల్లు అని నిర్ణయానికి వచ్చాను. రెంటల్ ఏజెంట్‌తో మాట్లాడి రాతకోతలు (రెంటల్ కాంట్రాక్టుపై రాతలు, చెక్కు బుక్‌లో కోతలు) అయిన తరువాత గృహ ప్రవేశం చేసాను.

అమెరికా ఇళ్లల్లో వంట చేయడానికి వంట గది అన్ని పరికరాలతో నిండి వుంటుంది. నాలుగు పొయ్యిలు వున్న గేస్ రేంజ్, రొట్టెలు బేక్ చేయడానికి అవెన్, వంట పాత్రలు కడగడానికి స్టెయిన్‌లెస్ సింక్, నిరంతరంగా నీటి సరఫరా, అందులో వేడి నీళ్ళు, చల్లనీళ్ళు కలిసి తగురీతిలో వెచ్చగా ఉన్న నీళ్ళు రావడానికి కుళాయి ఉన్నాయి. కుకింగ్ రేంజ్ ప్రక్కన ఫ్రిజ్ ఉంది. లివింగ్ రూమ్‌కి బెడ్‌రూమ్‌కి వాయిదాలపై చెల్లించే పద్ధతిలో ఫర్నిచర్ కొన్నాను. స్వయంపాకం మొదలుపెట్టాను. ఆసుపత్రిలో 12 గంటలు పనిచేసి వంట చేసి భోజనం చేసేటప్పటికి నిద్ర ముంచుకువచ్చేది. ఉద్యోగానికి పోవడం, ఇంటికి రావడం, వంట చేసి భోజనానంతరం నిద్రకు ఉపక్రమించడం... ఇలా నా దినచర్య చక్రం గిర్రున నెలరోజులు తిరిగిపోయింది.

★★★

అర్ధరాత్రి. గాఢమైన నిద్రలో ఉన్నాను. ఇంటి బెల్ మ్రోగింది.

"ఎవరబ్బా?" అని లేచి నైట్ గౌను వేసుకుని తలుపు తీసాను. పోలీసులో, అంబులెన్స్ క్రూ, నైబర్‌హుడ్ వారో వచ్చి ఉంచారని ఊహించాను. ఎదురుగా డెబ్బై ఏళ్ళ వృద్ధుడు కేక్‌ను అందమైన అట్టపెట్టెలో పెట్టినదానిని నా చేతికి ఇచ్చి "వెల్‌కం టు ది నైబర్‌హుడ్" అని గ్రీట్ చేసి "లోపలికి రావచ్చునా?" అని అడిగాడు.

కేక్‌ను తీసుకున్న తరువాత పెద్దాయనకు నో అని చెప్పాలనిపించలేదు. ఒక్కసారి మేల్కొన్న తరువాత వెంటనే నిద్ర రాదు. అందుకని "ప్లీజ్ కమిన్" అన్నాను.

సోఫాలో కూర్చున్నాడు. ఆరు అడుగుల పొడవు, స్థూలకాయం, తెల్లని చర్మం, మెరుస్తున్న కళ్ళు, ఆర్థ్రైటిస్‌తో వంకర్లు తిరిగిన వేళ్ళు, పొడవాటి గౌను వేసుకున్నాడు. కాళ్ళు కన్పించలేదు. తన కథ చెప్పాడు. తాత నానమ్మలు ఐర్‌లాండ్ నుండి ఓడలో వచ్చారట. బెడ్‌ఫర్డ్‌లో స్థిరపడ్డారు. ఏపిల్ చెట్లు పెంచి, ఏపిల్స్ నుండి సైడర్ (రసాన్ని) తీసి అమ్మేవారట. తండ్రి ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవాడు. తల్లి జర్మనీ దేశానికి చెందిన స్త్రీ అట.

"డాక్టర్! నాలో జర్మన్ రక్తం, ఐర్లాండ్ రక్తం కలసి ఉన్నాయి. అందువల్ల నా ప్రవర్తన ఎలా వుంటుందో ఊహించగలరా?" అన్నాడు.

"జర్మనీవాళ్ళు యంత్రాలను తయారు చేయడం, బిగించడంలో ఆరితేరినవాళ్ళు కాబట్టి నీవు ఇంజనీర్‌వి అయి వుంటావు. ఐర్లాండ్ దేశీయులు సాయంత్రం అయ్యేసరికి సారామత్తులోకి జారుకుంటారు. కాబట్టి నీవు ఇంజనీర్‌గా పనిచేస్తూ

లిక్కర్‌కు దాసుడవు అయి వుంటావు'' అని ఊహించి చెప్పాను.

కుని తినమని సలహా చెప్పాడు. వెళ్లిపోయేముందు పేరు, అడ్రసు అడిగి కాగితంపై రాసుకుని ఫ్రిజ్‌కి

పుస్తక పఠనం చేయడమో, లేక వాలంటీరుగా ఏ ఆసుపత్రిలో అయినా సేవ చేయడమో లేక



"కంగ్రాట్యులేషన్స్ డాక్టర్! యూ హిట్ ద టార్గెట్'' అన్నాడు.

తండ్రి ఎలక్ట్రీషియన్‌గా పనిచేయడం చూసి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివి డిగ్రీ తీసుకుని జీవితం ప్రారంభించాడట. పని వత్తిడి నుంచి తప్పించుకోవడానికి, శీతాకాలపు చలికి విరుగుడుగా సారా త్రాగడం మొదలుపెట్టాడు. బార్‌లో కలసిన అమ్మాయిలతో ప్రేమ కలాపాలు చేసేవాడట. తాగుడు ఎక్కువ అయిపోయి లివర్ చెడిపోయి సిర్రోసిస్ వ్యాధి వచ్చింది. తక్కువ మోతాదులో సారా తాగినప్పుడు జతపడిన అమ్మాయిలు సారా మత్తులో ఉన్న వాడిని వదిలి వెళ్లిపోయారు. పెళ్లికాని ఎలిజిబుల్ బేచిలర్‌గా జీవితాన్ని గడిపాడట. సివిలియన్ లైఫ్‌తో బోరు కొట్టి ఆర్మీలో చేరి రిటైరైన తరువాత బెడ్‌ఫర్డ్ పట్టణంలో స్థిరపడ్డాడట.

ఉన్న గంటలో జీవిత చరిత్ర అంతా చెప్పాడు. కేక్‌ను ఫ్రిజ్‌లో దాయమని, రోజుకొక ముక్క కోసు

అందించాను.

"థాంక్యూ టామ్, గుడ్‌నైట్'' అని చెప్పాను.

***

అమెరికాలో వృద్ధులు వంటరి జీవితానికి అలవాటు పడ్డారు. పిల్లలు పెరిగి పెద్దవారైన తరువాత ఉద్యోగరీత్యా దూర ప్రాంతాలకు పోయి స్థిరపడతారు. న్యూక్లియర్ ఫ్యామిలీస్‌గా ఏర్పడి ఎవరి దారి వారిదే అని భావించి విడివిడిగా తల్లిదండ్రుల నుండి పిల్లలు వేరుగా జీవిస్తారు. సంవత్సరానికి ఒక్కసారి క్రిస్‌మస్ పండుగ రోజునో, థేంక్స్ గివింగ్ రోజునో కుటుంబ సభ్యులంతా కలసి కబుర్లు చెప్పుకుని విందారగిస్తారు. సంవత్సరంలో ఏ నాలుగు, అయిదురోజుల్లో మినహాయిస్తే మిగిలిన 360 రోజుల్లో ఒంటరిగా లైబ్రరీకి పోయి

సీనియర్ సిటిజన్స్ క్లబ్‌లో చేరి కాలక్షేపం చేయడం ద్వారా వృద్ధులు కాలం వెళ్ళబుచ్చుతారు. డాక్టర్ అపాయింట్‌మెంట్ 15 నిముషాలకు పరిమితమైతే వృద్ధులు 30 నిముషాలు తీసుకుంటారు. వారి బాధలు చెప్పుకోవడానికి డాక్టర్ తప్ప మరెవ్వరూ దొరకరు. మాట్లాడేవారు దొరికితే వదలరు వృద్ధులు.

***

మరో నెల గడిచిపోయింది. మళ్లీ అర్ధరాత్రి కాలింగ్ బెల్ మ్రోత. తలుపు తీసి చూస్తే టామ్ చిరునవ్వుతో గాలిలో తేలిపోతున్నాడా అన్నట్లు నిటారుగా నిలబడ్డాడు. ఈసారి చాక్లెట్లు వున్న గిఫ్ట్ బాక్స్ తీసుకుని వచ్చాడు.

"మే ఐ కమిన్" అని అడిగాడు. మాట్లాడడానికి మరో మనిషి దొరక్క ఈ ముసలాడు నా దగ్గరకు వచ్చాడు అని సరిపెట్టుకుని "ప్లీజ్ కమిన్" అన్నాను.

తనకు చరిత్ర అంటే ఇష్టమని, లైబ్రరీకి పోయి అమెరికన్ దేశ చరిత్ర, యూరప్ చరిత్ర, ప్రథమ ప్రపంచ యుద్ధ చరిత్రపై రాసిన గ్రంథాలు చదువుతున్నాడట.

"మీకే పుస్తకాలు ఇష్టం?" అని అడిగాడు.

భారతదేశ చరిత్ర , యూరోపియన్లు భారతదేశానికి ఎలా వచ్చారో, ఎందుకు వచ్చారో తెలిపే చారిత్రక గ్రంథాలు చదవడం నాకు ఇష్టమని చెప్పాను. మా ఇద్దరి మధ్య యూరప్ చరిత్ర గురించి, యూరోపియన్లు ఏ విధంగా భూగోళాన్ని రెండుగా విభజించి పోర్చుగీసువారు తూర్పు భాగాన్ని, ఆంగ్లేయులు పశ్చిమాన్ని తీసుకుని ఓడల్లో బయలుదేరి నూతన వ్యాపార మార్గాలను కనుగొన్నారో ఆ విషయాల గురించి చర్చించాం.

"డాక్టర్! మీరు బెడ్‌ఫర్డ్ నగర లైబ్రరీకి వెళ్లారా?" అని టామ్ అడిగాడు.

"లేదు. నా డ్యూటీ అయిపోయిన తరువాత ఆసుపత్రి నుండి బయటకు వచ్చేటప్పటికి లైబ్రరీ మూసేస్తున్నారు" అని చెప్పాను.

"అయితే డాక్టర్! మీకు ఓ మంచి పుస్తకాన్ని లైబ్రరీ నుంచి తీసుకుని వచ్చి మీకు ఇస్తాను" అన్నాడు.

"థాంక్యూ టామ్. లుకింగ్ ఫార్వర్డ్ టు సీ యూ" అన్నాను.

***

కాలచక్రంలో మరో 30 రోజులు గడిచిపోయాయి. మళ్లీ అర్ధరాత్రి కాలింగ్ బెల్ మోత. చిరునవ్వుతో టామ్ ప్రత్యక్షమయ్యాడు. ఈసారి గిఫ్ట్ పేకింగ్‌తో వున్న పుస్తకాన్ని నాకిచ్చాడు. "ఇది నా బహుమతి డాక్టర్. ఈ రోజు నా పుట్టినరోజు" అన్నాడు. కోటు జేబులోంచి షాంపేన్ సీసా తీసాడు. చల్లగా ఉంది. మరో జేబు నుండి షాంపేన్ గ్లాసులు తీసాడు. అవలీలగా షాంపేన్ సీసా బిరడాను తీసాడు. రెండు గ్లాసుల్లో షాంపేన్ పోసి "హేపీ డే టు బోత్ ఆఫ్ అజ్" అన్నాడు.

"హేపీ బర్త్‌డే టూ యూ" అని చెప్పి షాంపేన్ తాగాం.

***

ఆ మరునాడు హాస్పిటల్‌లో బెడ్‌ఫర్డ్ న్యూస్ అనే పేపర్ చదువుతూ తోటి డాక్టర్లు, నర్సులు సీరియస్‌గా చర్చిస్తున్నారు. దేని గురించి చర్చిస్తున్నారో తెలుసుకోవాలనిపించింది.

"లెస్లీ! దేని గురించి మాట్లాడుకుంటున్నారు?" అని నాతో పనిచేసే నర్సుని అడిగాను. న్యూస్‌పేపర్ నాచేతికిచ్చి చదవమంది.

'మిస్టరీ ఆఫ్ ఎ మిస్సింగ్ బుక్' అనే శీర్షికతో వార్త. థామస్ పెయిన్ అనే బెడ్‌ఫర్డ్ వాస్తవ్యుడు 1920 సంవత్సరంలో 'ఎ మిస్టరీ ఆఫ్ ఫస్ట్ వరల్డ్ వార్' అనే పుస్తకం వ్రాసాడు. గత పది సంవత్సరాలుగా థామస్ పుట్టినరోజున ఆ పుస్తకం లైబ్రరీ నుండి మిస్టీరియస్‌గా మాయమవుతోంది. ఎవరు ఈ పుస్తకాన్ని దొంగిలిస్తున్నారో, ఎందుకు దొంగిలిస్తున్నారో లైబ్రరీ వారికిగానీ, పోలీసులకుగానీ అంతుపట్టడంలేదు. థామస్‌పెయిన్ చనిపోయి అరవై సంవత్సరాలైంది. థామస్ చనిపోయేనాటికి ఆయన వయస్సు 70 ఏళ్ళు' థామస్ జీవిత చరిత్రను క్లుప్తంగా న్యూస్‌పేపర్‌లో రాసారు. నాకు చెమట్లు పడుతున్నాయి.

లెస్లీ నా వంక చూసి "డాక్టర్! యూ నీడ్ హెల్ప్" అని కుర్చీ తెచ్చి కూర్చోబెట్టింది. వార్డులో వున్న ఫ్రిజ్ నుంచి కోక్ తెచ్చి నాచేత తాగించింది. తేరుకున్న తరువాత రాత్రి టామ్ తెచ్చిన పుస్తకం, పేపరులో రాసిన పుస్తకం ఒకటే అని చెప్పాను. థామస్‌పెయిన్ చనిపోయిన తరువాత ఎవరికో ఒకరికి అతని బర్త్‌డేనాడు కన్పిస్తున్నాడని, దెయ్యమని చూసిన వాళ్ళు పోల్చుకోలేకపోతున్నారని, జాగ్రత్తగా చూస్తే టామ్‌కు కాళ్ళు లేవని తెలుస్తుందని, దెయ్యంగా గాలిలో తేలిపోతూ తన పుట్టినరోజున తను రాసిన పుస్తకం కొత్తగా బెడ్‌ఫర్డ్‌కు వచ్చినవారికి ఇస్తాడని గత సంవత్సరం పేపర్‌లో పడిన వార్త గురించి లెస్లీ చెప్పింది. సిమెటరీ ప్రక్కన వున్న ఇంటికి అద్దె ఎందుకు తక్కువో ఇప్పుడు అర్థమయింది.

★

స్మార్ట్ హీరో



యువతరం హీరో హృతిక్ ఇప్పుడు తన ఇమేజ్‌కి తగ్గట్టుగా చిత్రాలతో పాటూ మంచి మంచి యాడ్స్‌లో కూడా కన్పిస్తున్నాడు. కోక్, తమరిండ్, జాన్ ప్లేయర్స్ కంపెనీలకు మంచి అంబాసిడర్‌గా మారిపోయాడు. ఒక పక్క సినిమాలతో బిజీగా ఉన్నా ఈ కంపెనీల యాడ్స్ కోసం తన ఖాళీటైంని కేటాయిస్తున్నాడు. అన్నట్టు జిమ్‌కి వెళుతూ స్మార్ట్‌గా కూడా తయారవుతున్నట్టున్నాడు. డబ్బెవరికి చేదు?